

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 242 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 29, జూలై 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# యువత చేతిలో దేశ భవిష్యత్తు







డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన యువత దారి తప్పుతున్నారని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. రేవ్ పార్టీలతో రెచ్చిపోతున్న యువతను ఆసరగా చేసుకుని యువత జీవితాలతో వ్యాపారాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.యువత ప్రాణాలను చేజేతులారా నాశనం చేసుకుంటూ దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా కొత్త అంగులతో రూపుదిద్దుకుంటున్న ఓయో రూముల ప్రభావం యువత ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా చేస్తుందని అన్నారు.మేజర్లైన యువతి,యువకులు కొత్త రకపు జీవితం అలవార్చుకోవడం కోసం సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అలవాటు పడి ఓయో రూముల చుట్టూ తిరుగుతూ,డ్రగ్స్ మద్యం సేవిస్తూ ఉత్ప్రేరక మాదక

- మిగతా 2లో..

కాపాడుకుంటారా నాశనం చేసుకుంటారా

భారతదేశ సైన్స్ పరిజ్ఞానం ప్రపంచ దేశాలని శాసిస్తుంది

ఐటీ రంగాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ

గల్ఫ్, అబ్రాడ్ దేశాలలో నిండిపోతున్న భారతీయులు

ఇతర దేశాల్లో స్థిరపడ్డ భారతీయులు దేశానికి చేస్తున్న మేలు ఏమిటి

చదువులపై ఆసక్తి కనపరచని యువత

ఫ్యాషన్ తిరుగులకు అలవాటు పడుతున్నారు


రేవ్ పార్టీలతో రెచ్చిపోతున్నారు, రిసార్ట్స్ తిరుగులకు అలవాటు పడుతున్నారు

సునాయస మోసాలకలవాడు పడుతున్న యువత

సైబర్ నేరగాల్లలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారు

యువత రాజకీయాల్లో రాణించాలి : డాక్టర్ బరిగెల శివ





## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన




వివరాలు 6లో

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి
నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు

2



## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూలై28(ఆరెన్ఎ):**

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు- చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



7

## గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు
గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి



7

## గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

వెటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం

నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం

మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష

5

# యువత చేతిలో దేశ భవిష్యత్తు

మొదటి పేజీ తరువాయి

ద్రవ్యాలకు అలవాటు పడి క్షణికావేశాలతో ఓయూ రూములలో గొడవలు పడుతూ ఒకరిని ఒకరు చంపుకుంటున్నారని అన్నారు బిఎన్ఎస్ నూతన చట్టాలలో 497(వ్యభిచార సంబంధిత) అనే సెక్షన్ తొలగించడంతో రేవ్ పార్టీలను తలపిస్తూ కొత్త రకపు కల్చర్లలను అలవర్చుకొని,ఓయో రూముల వెంట తిరగడాలు,పార్కులలో పబ్బులలో ఏసీ హోటలలో విచ్చలవిడిగా తిరుగుతూ దుబార పనులను రెచ్చగొట్టబడుతున్నారన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందించడం కోసం అప్పటి పాలకులు ఎంతో కష్టపడ్డారని అన్నారు.2001లో కంప్యూటర్ పరిజ్ఞానం దేశానికి అందుబాటులోకి వచ్చాక సాంకేతిక రూపకల్పన సైన్స్ పరిజ్ఞానం అత్యధికంగా పెరిగిపోయాయన్నారు.గత ప్రభుత్వాల పాలకులు దేశ రక్షణ కోసం దేశ భవిష్యత్తు కోసం,దేశ సాంకేతిక అభివృద్ధి కోసం అన్ని విధానపరమైన ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వ యంత్రంగాలను సృష్టించి నిర్మించడంతో భారతదేశానికి భౌగోళిక రూపంలో ప్రపంచ దేశాలతో పోటీపడే అవకాశం లభించింది అని అన్నారు. భారతదేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందాక ఇతర దేశాలతో సమాచార సందేశ వ్యాపార సత్సంబంధాలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో దేశ యువత ఇతర దేశాల విద్యా పట్ల ఆసక్తి పెరిగిపోయి కోట్ల రూపాయల కుమ్మరిస్తూ ఇతర దేశాలలో చదువుల కోసం వెళ్తున్నారు అని అన్నారు.చదువులతోనే స్థిరపడడం కాకుండా ఉద్యోగాలు సంపాదించుకుంటూ,ఇతర దేశాలలో వెలకట్టలేని ఆస్తులు సంపాదించి అక్కడే స్థిరంగా నిలిచిపోతూ ఎక్కువ మొత్తంలో సంపాదించుకున్న సొమ్ముతో దేశంలో వ్యాపారాలలో పెట్టుబడులు పెడుతున్నారు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బయటి దేశాలకు వెళ్ళుటకు అవకాశాలు కల్పిస్తున్న యువత పట్ల అప్రమత్తంగా ఉండకపోవడంతో బయట దేశాలకు వెళ్లిన యువత కొత్త రకపు ఫ్యాషన్ కల్చర్ను విడనాడకుండా,ఇతర దేశాల్లో గొడవ పడుతూ ప్రాణాలు చాలిస్తున్నారని అన్నారు. భారతదేశంలో మొన్నటి వరకు ఐటీ ఉద్యోగులకు అత్యంత ప్రాధాన్యత ఉండేదని వేల సంఖ్యలో ఐటి సంస్థలు దేశంలో ఏర్పడడానికి ఇతర దేశాలలోని ఐటి ప్రతినిధులు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలతో సమన్వయ ఒప్పందలు కుదుర్చుకొని పెట్టుబడులు పెట్టుకుంటూ ఐటీ రంగాన్ని బలోపేతం చేస్తూ ఉండేవారని అన్నారు. ఎప్పుడైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏఐ రూపు దాల్చి వెలుగులోకి వచ్చిందో ఐటీ రంగంపై పెద్ద ఎత్తున ప్రభావం చూపిందని అన్నారు.దేశస్థాయిలోనే కాకుండా అన్ని రాష్ట్రాలలో ఐటి రంగ సంస్థల ప్రభావం తగ్గుముఖం పడుతుందని అన్నారు. గతంలో యువత విద్య పట్ల,ఉద్యోగ లక్ష్యం పట్ల, భవిష్యత్తు నిర్మాణం పట్ల, కుటుంబాల రక్షణ పట్ల, సమాజా రక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించే వారని అని అన్నారు.దేశ భద్రత కోసం భారతదేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న భారత సైనిక దళాలు ఆర్మీ జవాన్లు ఆర్మీ అధికారులు లక్ష్యాలను ఎంచుకొని ఇతర దేశాలతో ప్రాణాలు తెగించి యుద్ధాలు చేసేవారని వాళ్ల పుణ్యాన మాత్రమే నేడు భారతదేశం ఆమాత్రపు రక్షణ వలయంలో ఉందని అన్నారు. ప్రస్తుత యువత మద్యం మత్తులో మునిగితేలుతూ రాత్రింబవళ్లు నడిరోడ్లపై కచరా పనులను కొనసాగిస్తూ పుట్టినరోజు పేర్ల మీద భారత దేశ పరువును బజారుకు ఈడ్చేపని చేస్తున్నారని అని అన్నారు. నాటి యువత సాంకేతిక పరిజ్ఞానానికి కొదవ లేకుండా ముందుకు సాగితే,నేటి యువత సైబర్ నేరాలకు అలవాటు పడుతూ సోషల్ మీడియాలో ఎనలేని ఆకృత్యాలకు పెంచి పోషిస్తున్నారని అని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా యువత ఆగడాలు అరికట్టబడతాయని దేశ ప్రజలు ఆత్రుతంగా ఆశిస్తున్నప్పటికీని అలాంటి పద్ధతులు అధికంగా అవుతున్నాయి కానీ తగ్గడం లేదని అని అన్నారు.ప్రపంచ దేశాలలో ఒకప్పటి భారత దేశ సంస్కృతి దినదినానికి తగ్గిపోతుందని.ఒకప్పుడు నిజాయితీగా బతికే వాళ్ళంటే సమాజంలో ఎంతో గౌరమ్మర్యాదలు ఉండేవి అనేవారు.ప్రస్తుత కాలంలో అబద్ధాలు,కుట్రలు,దాడులు దొంగతనాలు,నాశనం చేయ్యడాలు,అక్రమ పద్ధతిలో జీవించడాలు,అవినీతిని అంటిపెట్టుకొని బతకడాలు, సొంత కుటుంబ సభ్యులను సైతం సర్వనాశనాలు చేయడం లాంటివి, నిజాయితీలో భాగంగా కొనసాగుతున్నాయని అన్నారు. సమాజాన్ని వ్యవస్థలను ఎవరు ఎక్కువ ఎంత మొత్తంలో నాశనం చేసి మోసం చేస్తే వాళ్లంతా అంతటి గొప్ప వాళ్ళుగా చలామణి అయ్యే ఆస్కారాలు ఉన్నాయని అని అన్నారు. చదివే జీవం,ఉద్యోగమే లక్ష్యం, సమాజ సేవే మార్గం అని నడుస్తున్న నేటి భారతదేశ యువత శాతం ఎంత అని ప్రశ్నించుకోగలిగితే కేవలం ఐదు శాతం ఉండరని అని అన్నారు. సోషల్ మీడియాలో దేశ యువత ప్రదర్శిస్తున్న భయంకరమైన సన్నివేశాలను వీక్షిస్తున్న ఇతర దేశ యువత భారత దేశంలో అడుగు పెట్టాలంటే భయపడుతున్నారని అని అన్నారు.చదువుకు బదులు దాడులు,ఉద్యోగ ఆశయాలకు బదులు,మత కల్లోలాలు. సమాజారక్షణకు బదులు, మారణ ఆయుధాలను చేత పట్టుకొని ప్రజాస్వామ్యాన్ని భయపెట్టే స్థాయికి యువత ఎదుగుతుండడం భారతదేశ భవిష్యత్తుపై పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని అని అన్నారు.భారతదేశ యువత అంటేనే సునాయాస మోసాలకు అలవాటు పడి చెడి చెడిపోయారని,ప్రపంచ దేశాలు ఇట్టే నమ్ముతున్నాయి అని అన్నారు. 11 సంవత్సరాలుగా భారతదేశ యువత జీవన పరిస్థితిని తలుచుకుంటేనే ఒళ్ళు గగ్గోర్లు పరిచే స్థాయికి చేరువైందని అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉపాధి కల్పించడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.దారి తప్పనున్న యువత జీవితాలు హద్దు అదుపు లేకుండా పోతుండడంతో వాళ్ల జీవితాల పట్ల రక్షణగా నిలువ లేని చట్టాలలో పెనుమార్పులు తెస్తూ కఠిన తరం చేస్తూ యువత సన్మార్గంలో నడిచే విధంగా భారతదేశ జాతీయతను అణుకరించే విధంగా సిద్ధపరిచాలని అని అన్నారు.యువత చేతిలో దేశ భవిష్యత్తు పదిలంగా ఉండడం కోసం ముసలి నాయకులంతా రాజకీయ సన్యాసం పుచ్చుకొని నాణ్యమైన,నిపుణత కలిగిన యువత చేతిలో దేశ భవిష్యత్తును ఉంచాలని అని అన్నారు.సస్యశ్యామలంగా ఉన్న దేశాన్ని సర్వనాశనం వైపు నడిపిస్తున్న విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నది నేటి దేశ పాలకులేనని మరొక్కసారి హెచ్చరించారు.యువతను మద్యపానానికి చెడు అలవాట్లకు బానిసలను చేసి రాజకీయ అధికారం కోసం పావులుగా వాడుకుంటున్న నాయకులను దేశవ్యాప్తంగా కట్టడి చేసి ఓడించాలని పిలుపునిచ్చారు.పేద విద్యార్థులకు సరియైన రీతిలో విద్య అందించబడకుండా పగబడుతూ దేశంలో ప్రస్తుత విద్యా చట్టాలను సంపన్నులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుగుణంగా మార్చి విద్యా వ్యాపారాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలను గద్దె దించుతూ పేద విద్యార్థులకు సంపూర్ణంగా విద్యను అందించే చట్టాలను తీసుకురావడం కోసం ప్రయాస పడుతున్న ప్రభుత్వాలను అధికారంలోనికి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయాలను శాసిస్తున్న 70 సంవత్సరాల పైబడిన నాయకులందరినీ పార్టీలకతీతంగా రాజకీయాల నుండి శాశ్వతంగా తొలగించబడే విధంగా ఉద్వాసన పలకాలన్నారు.వర్తమాన రాజకీయాల్లో వేడి మాత్రమే కొనసాగుతుంది గాని యువత బతుకుల్లో మార్పు మాత్రం కనిపించడం లేదని దానివల్ల దేశ భవిష్యత్తు నిర్వీర్యం అవుతుండడమే కాకుండా అంధకారమయంగా మారిపోయి అవమానపరచబడుతుందన్నారు.దేశాన్ని రక్షించుకోవాల్సిన యువత అదుపుతప్పుతుండగా దేశ భవిష్యత్తు అధోగతి పాలు అయ్యే ఆస్కారం ఉందన్నారు.కలిసికట్టుగా ముందుకు సాగుతూ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కోసం యువత పాటుపడుతూ ఉండడమే కాకుండా ప్రయాసపడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఎపిలో పెట్టుబడులు పెట్టండి

**అమరావతి,జులై28(జై భీమ్ న్యూస్):**

ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించబోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు.స్వాతంత్య్రం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు. 1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్‌లో అవినీతి అనేది ఉండదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో సింగపూర్ టౌన్‌షిప్ ఏర్పాటు- చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది.

# టిఎల్ఎఫ్ఆర్‌పి సెలెక్షన్లో కుల వివక్ష

**నీవు దళితురాలివి కాబట్టే నీకు టిఎల్ఎఫ్ఆర్‌పి ఇవ్వడం లేదు మెప్మా సి.ఓ. మంజుల**


**సెలక్షన్ రోజున అనర్హురాలైన బిసి మహిళకు టిఎల్ఎఫ్ఆర్‌పి పోస్టును ఇచ్చిన మెప్మా ఏడిఏంసి మానస**

**న్యాయం కోసం మున్సిపల్ కమిషనర్ కు, మెప్మా అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**

**న్యాయం కోసం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పిర్యాదు చేసిన భాధితురాలు కొమ్ము లత**


**కరీంనగర్ జిల్లా, జై భీమ్ న్యూస్**

భాధిత మహిళా తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా వర్క్ చేసిన మహిళ గత కొన్ని రోజుల క్రితం రాజీనామా చేయడంతో అయొక్క పోస్టు కాలి అవడంతో భర్తీ చేయుట కొరకు గత నెల క్రితం మెప్మా ఆధ్వర్యంలో మహిళా గ్రూపు సభ్యులలో నుండి అర్హులైన మహిళలు అప్లయ్ చేసుకోవాలని ఆర్ పి ల ద్వారా సమాచారం తెలపడంతో నాతోపాటు మరికొంత మంది మహిళలు అప్లయ్ చేసుకున్నారని, మెప్మా సి ఓ మంజుల మరియు ఏ డి ఏం సి మానస లు జూన్ 20న అప్లయ్ చేసుకున్న మహిళలకు రాత పరీక్ష నిర్వహించారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మహిళకు కాకుండా అనర్హురాలైన ప్రభుత్వ ఉద్యోగి భార్యకు టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా సెలెక్ట్ చేయడంతో మిగతా మహిళలు నిరసన తెలిపి న్యాయం కోసం మీడియాను మరియు స్థానిక ప్రజా ప్రతినిధులను సప్రదించారు, విషయం తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు టి ఎల్ ఎఫ్ ఆర్ పి సెలెకషన్లో అవకతవకలు జరిగినాయని భావించి జులై 10న మరొకసారి పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలనీ మెప్మా అధికారులు తిరిగి సి ఓ మంజుల మరియు ఏ డి ఏం సి మానస లకు బాధ్యతలు అప్పగించడంతో హాజరయిన మహిళలకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా గత నెలలో పరీక్షలు రాసిన వారి నుండే అనర్హురాలిని టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా సెలెక్ట్ చేసినారని,ఆలా ఎలా చేస్తారు మేడం అర్హతలు ఉన్న నన్ను పక్కన పెట్టి అనర్హురాలైన మహిళకు ఎలా ఇస్తారని బాధిత మహిళ కొమ్ము లత సి ఓ మంజులను అడుగగా నీవు నాపైనే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మీడియాకు పిర్యాదు చేస్తావా అంటూ నన్ను బెదిరిస్తూ నాపైన కక్షగట్టి పైగా నీవు దళితురాలివి కాబట్టే నీకు టి ఎల్ ఎఫ్ ఆర్ పి పోస్ట్ ఇవ్వడం లేదని, అందుకే బి సి మహిళకు ఇచ్చామని తెలిపారని బాధిత మహిళా తెలిపారు,తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కుమరియు మెప్మా అధికారులకు తేదీ:09/07/2025, 11/07/2025,మరియు 22/07/2025 రోజులలో పిర్యాదు చేశామని.అయినాకాని సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయలేదని, నాకు అన్యాయం చేసిన మెప్మా సి ఓ మంజుల మరియు మెప్మా ఏ డి ఏం సి మానస లపై శాఖ పరమైన చర్యలు తీసుకొని నాకు టి ఎల్ ఫ్ ఆర్ పి పోస్ట్ ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్న భాధితురాలు కొమ్ము లత.




## ఇల్లంతకుంట దస్తావేజు లేఖరులు ఇష్టారాజ్యం

**రాజన్న సిరిసిల్ల, జై భీమ్ న్యూస్**



రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇల్లంతకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో దస్తావేజు లేఖరులు తమ హవా నడిపిస్తున్నారు. ప్రతి పనికో రేటు అన్నట్టు ఇల్లంతకుంట తహసీల్దార్ కార్యాలయం తయారయ్యింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సామాన్యులు లోకిని వెళ్తే మీరు ఎందుకు వచ్చారు అనే సిబ్బంది, దస్తావేజు లేఖరులు వస్తే సప్పుడు చేయడం లేదు. భూ భారతి లో సామాన్యుడు స్లాట్ బుక్ చేసుకుని వెళ్తే ఈ పేపర్ లేదు ఆ పేపర్ లేదు అంటూ తిప్పుతున్న వైనాలు ప్రతి రోజు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. అదే పని ఒక దస్తావేజు లేఖరికీ అప్పగిస్తే క్షణాల్లో పని అవుతుండడం, మేము వెళ్తే కొర్రీలు పెడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సారును కలవాలంటే వేచి చూడక తప్పట్లేదని, మేము స్లాట్ బుక్ చేస్తే సాయంత్రం అయిన మా పని కావట్లేదని, అదే బ్రోకర్లతో వెళ్తే వెంటనే పని అవుతుందని ఆరోపణలు చేస్తున్నారు. కొందరు కింది స్థాయి సిబ్బంది కంటే దస్తావేజు లేఖరులకే కార్యాలయంలో ప్రాధాన్యత ఎక్కువ ఇస్తున్నారని వాపోతున్నారు. మీకు పాస్ బుక్ లేదని, లేదంటే మీ భూమి పైన అభ్యంతరాలు ఉన్నాయని, మీకు పది గుంటల లోపు భూమి రిజిస్ట్రేషన్ ఉంటే సారు చేయరని, ఏదో ఒక సాకు చెపుతూ సారుకు ఇంత ఇవ్వాలని ముందే మాట్లాడుకున్నాకే స్లాట్ బుక్ చేస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకున్న సమయం ప్రకారం కాకుండా ఇష్టం వచ్చిన సమయంలో రిజిస్ట్రేషన్ చేస్తుండటంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో దస్తావేజు లేఖరులు ఎందుకు వస్తున్నారని అడిగిన కూడా, వాళ్లు ఇక నుండి రారని చెప్పి కొన్ని రోజుల పాటు కార్యాలయానికి రానివ్వకుండా సక్రమంగా నడిపించారు. కానీ ఇప్పుడు వారు లేనిదే పని ముందుకు సాగట్లేదు. దస్తావేజు లేఖరులు తహశీల్దారు కార్యాలయంలో ఎక్కువ సమయం గడుపుతుండడంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. భూ భారతి ఆపరేటర్ చుట్టూ నిలబడి దస్తావేజు లేఖరులు దగ్గరుండి పనులు చేపిస్తూ, ఆపరేటర్ కు ఇబ్బంది అవుతుందని కొన్ని సార్లు వీళ్ళే ఫోటోలు తీస్తూ, వేలిముద్రలు, సంతకాలు చేపిస్తూ, కొన్ని సార్లు పేపర్లు ప్రింటు తీసి, పత్రాలను స్కాన్ చేస్తుంటే, మీరెందుకు చేపిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే మాకు ఎమ్మార్వో చెప్పాడని, ఆ పని మేమే చేయాలి అంటూ దస్తావేజు లేఖరులు చేస్తున్నారు. ఎవరైన సొంతంగా స్లాట్ బుక్ చేసుకుని వస్తే, ఈ డాక్యుమెంట్ ఎవరు బుక్ చేసారని అడుగుతున్న భూ భారతి ఆపరేటర్. సర్వర్ రావట్లేదని వారిని సాయంత్రం వరకు వేచి ఉండమంటున్నాడు. ఇటు బ్యాంకర్లు కూడా తమకు కమిషన్ వస్తుందని మేము చెప్పిన వారి దగ్గరే స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పడం కొసమెరుపు. ఈ సంఘటనల వల్ల తహసీల్దార్ పై ఏదో మతలబు ఉందని మండల ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.

## ఇన్స్టాగ్రామ్ ప్రేమ

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

మానవత్వం మంటగలిసిపోతోంది.. పేగు బంధం ప్రశ్నార్థకం అవుతోంది.. ముక్కు మొఖం తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ప్రేమలు.. కట్టుకున్న వాళ్లను, కన్నవాళ్ళని వదిలేసి చెక్కేస్తున్నారు.. ప్రియుడు తనవెంట రమ్మని వెంటపడడంతో%ౌ% ముక్కుపచ్చలారని కన్నబిడ్డ ను దిక్కు లేని అనాధగా బస్ స్టాండ్ లో వదిలేసి వెళ్ళింది ఓ మానవత్వం లేని తల్లి.. అమ్మ ఎక్కడికి వెళ్ళిందో తెలియక బిక్కు బిక్కు మంటూ ఉండిపోయిన బిడ్డడిని గమనించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారమివ్వడంతో%ౌ% వారు వచ్చి సీసీ కెమెరాల ఆధారంగా ముందు తల్లి ఆనవాలు గుర్తించి%ౌ% ఆమె భర్తకు సమాచారమిచ్చి పిలిపించి.. బిడ్డను ఆయనకు అప్పగించారు. ఈ దారుణమైన ఘటన నల్గొండ బస్ స్టాండ్‌లో చోటు చేసుకుంది.. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో.. ఓ మహిళ 15 నెలల కొడుకుని వదిలేసి.. వేరే యువకుడితో బైక్ మీద వెళ్లిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నల్లగొండ పట్టణంలోని పాత బస్తీకి చెందిన ఒక యువకుడితో.. హైద్రాబాద్ కు చెందిన నవీన అనే మహిళ ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం అయ్యింది. మహిళకు పెళ్లి అయ్యి.. 15 నెలల బాబు ధనుష్ ఉన్నాడు. ఈ క్రమంలోనే.. భర్తను,15 నెలల పిల్లాడిని వదిలేసి మహిళ వెళ్లేందుకు ప్లాన్ వేసింది. డైరెక్ట్ గా నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ కు బాబుతో పాటు వచ్చి..ఆ బాబును బస్టాండ్ లోనే వదిలేసి వెళ్ళింది. ఆ తర్వాత.. ఆ పిల్లవాడు తల్లి కోసం వెతుకుతూ ఏడవడం చూసిన ప్రయాణికులు, డిపో సిబ్బంది.. నల్లగొండ టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. టూటౌన్ ఎస్సై సైదులు వెంటనే స్పందించి.. స్టేషన్ లోని సిబ్బందిని ఆర్టీసీ బస్టాండ్ కు పంపించారు. పోలీసులు.. బస్టాండ్ లోని అన్ని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. బైక్ మీద వెళుతున్న ఓ మహిళ వీడియోను చూసి.. ఆ బాలుడు మమ్మీ అంటూ గుర్తించాడని తెలిపారు. ఆ బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా.. విచారణ చేపట్టిన పోలీసులకు.. బైకు యజమాని నుంచి అతని స్నేహితుడు బైక్ తీసుకెళ్లినట్లు తేలిందట. అటువైపుగా విచారణ చేపట్టగా.. ఇన్స్టాగ్రామ్ లో ఒక యువకుడు పరిచయమై.. భర్తను పిల్లాడిని వదిలేసి మహిళ వెళ్లేందుకు చేసిన ప్రయత్నమేనని పోలీసుల విచారణలో బయటపడింది. అనంతరం.. మహిళను, ఆమె ఇన్ స్టాగ్రామ్ ప్రేమికుడిని.. ఆమె భర్తను పోలీస్ స్టేషన్ కి పిలిపించి.. కౌన్సిలింగ్ ఇచ్చి.. భర్తకు అంటే బాలుడు తండ్రికి పిల్లాడిని అప్పగించారు. నల్లగొండ టూ టౌన్ ఎస్సై సైదులు గౌడ్, పోలీసు సిబ్బంది చేసిన పనికి నల్గొండ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. కడుపున పుట్టిన బిడ్డను వదిలి నాకు ప్రియుడే కావాలని జంప్ అయిన తల్లి తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.



# సంపాదకీయం

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

**రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం**
**మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయట పెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**హైదరాబాదు, జై భీమ్ న్యూస్**

హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. కరీంనగర్ లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలు అత్యధికంగా విజయం సాధించేలా చేపట్టిన స్ట్రాటజీ, అదేవిధంగా కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పకడ్బందీ ప్రణాళికపై ముఖ్యమంత్రి తో రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తుందని రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి వివరించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శాయాశక్తుల కృషి చేస్తున్నామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక దృష్టి సారించామని రాజేందర్ ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేస్తున్నామని, నాయకులను అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకులు, పార్టీ యంత్రాంగం, పార్టీ శ్రేణులతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు.. పెద్ద ఎత్తున రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల పేర్ల నమోదు.. సన్న బియ్యం పంపిణీ, స్వశక్తి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేత, రైతులకు రైతుబంధు సాయం చేయడం వల్ల రైతులు, ప్రజలు, పేదలు సంతోషంగా ఉన్నారని రాజేందర్ రావు వివరించారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని దేవుడు లాగా కొలుస్తున్నారని, ప్రజా ప్రభుత్వం సకల జనుల హితమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించేలా కష్టపడి పని చేస్తామని రాజేంద్ర రావు ముఖ్యమంత్రి కి తెలిపారు. రాజేందర్ రావు చెప్పిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. అదేవిధంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేయాలని రాజేంద్రరావుకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వాడవాడనా, గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ మరింత అవగాహన కల్పించాలని సూచించారని రాజేందర్ రావు తెలిపారు.



## రాజకీయ నిరంకుశం ప్రమాదం

**అధికారంలో ఉన్నప్పడే జాగ్రత్తలు అవసరం**

**న్యూఢిల్లీ,జూలై28(జై భీమ్ న్యూస్):**

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్దిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

## జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు

**రఘురామను టార్చర్ చేయడం అతిపెద్ద తప్ప**
**హోం మంత్రి అనిత విమర్శలు**

**భీమవరం,జులై28(జై భీమ్ న్యూస్):**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికార దుర్వినియోగం చేసి జగన్ అతని గొయ్యి అతనే తవ్వుకున్నారన్నారు. ఎవరిని టచ్ చేయకూడదో జగన్ వాళ్లనే టచ్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత ఎంపీ రఘురామకృష్ణరాజును క్రూరంగా హింసించారని మంత్రి విమర్శించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఉప్పుటేరు వంతెన వద్ద హోంమంత్రి అనితకు ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, కనుమూరి భారత్ ఘన స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. వైఎస్ జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. జగన్ ఎవరిని టచ్ చేయకూడదో వాళ్లనే టచ్ చేశారు. ఎవరైనా ఇది తప్పు అని అడిగితే అది సరిచేసుకోవాలి లేదా ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. ఈ రెండు కాకుండా నువ్వు అడిగితే కేసు పెడతా, గట్టిగా మాట్లాడితే జైలుకు పంపిస్తా అన్నట్లు- వ్యవహరించారు. సొంత ఎంపీ రఘురామకృష్ణ రాజును క్రూరంగా హింసించారు. రఘురామకృష్ణరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మేం ఉన్నాం అని ధైర్యం ఇచ్చారు. ఓటు వేసిన తరువాత ప్రజల పట్ల నాయకుడికి భాద్యత, జవాబుదారీతనం ఉండాలి. ఈరోజు మేము అంతా జవాబుదారీతనంతో ఉన్నాం. నేను ఓట్లు- అడిగేందుకు రాలేదు. ఆకివీడు ప్రజలకు ఏం కావాల్లో అడిగేందుకు వచ్చా. నా పర్యటనకు చెట్లు- కొట్టాల్సిన పని లేదు, షాపులు కట్టక్కర్లేదు, పరదాలు అవసరం లేదు.

## కాకతీయ విశ్వవిద్యాలయ కే.హబ్ అభివృద్ధి దిశగా ముందడుగు



**జై భీమ్ న్యూస్ కే యూ క్యాంపస్**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య మరియు చట్ట వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ డి. శ్రీధరబాబు సూచన మేరకు, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, నాయకత్వంలో రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కే.హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న మరియు ఇతర అధికారులు హైదరాబాద్‌లోని టి-హబ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, టి-హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలూక్ తదితరులతో సమావేశమై, కాకతీయ విశ్వవిద్యాలయం కే.హబ్‌తో అవగాహన ఒప్పందం (ఎం ఓ యూ) కుదుర్చుకోవడానికి అవసరమైన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రెండవ శ్రేణి నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యూబేషన్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన వ్యవస్థలపై సమాలోచనలు జరిగాయి. టి-హబ్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలను పరిశీలించి, అటువంటి మౌలిక వసతులను కే.హబ్‌లో ఎలా రూపొందించవచ్చో విశ్లేషించారు. అదే విధంగా, టి-హబ్ నమూనాను అనుసరిస్తూ ఇంటీరియర్ డిజైన్, వసతుల రూపకల్పన కోసం ఆర్కిటెక్ట్‌తో ప్రత్యేకంగా చర్చించారు. స్టార్టప్‌ల స్థాపనకు విద్యార్థులలో అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో టి-హబ్ చేపట్టిన శిక్షణ కార్యక్రమాల మాదిరిగా కాకతీయ విశ్వవిద్యాలయంలోనూ ప్రాథమిక శిక్షణలు అందించే అవకాశాలపై చర్చించి సమాచారాన్ని సేకరించారు. కాకతీయ కే.హబ్ అభివృద్ధిలో టి-హబ్ సీఈఓ కవికృత్ సహకారంతో ముందడుగు వేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ మహమ్మద్ హబీబ్బుద్దీన్, కే.హబ్ కోఆర్డినేటర్లు బొల్లం కిరణ్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## బాటసింగారం వద్ద భారీగా గంజాయి పట్టివేత

**రంగారెడ్డి,జూలై28(జై భీమ్ న్యూస్):**

రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం ఈగల్ టీ-మ్, రాచకొండ పోలీసులు తనిఖీలు చేపట్టి.. 935 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు- చెప్పారు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని 455 ప్యాకెట్లుగా చేసి పండ్ల ట్రేలల్లో ఉంచి డీసీఎంలో తరలిస్తున్నట్లు- వెల్లడించారు. ముగ్గురు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు- చెప్పారు.

### నిండుకుండలా సాగర్ జలాశయం

నల్గొండ,జూలై28(జై భీమ్ న్యూస్): ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ-ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ-ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ-ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి




**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి గురించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ ఆత్మారాం, డీఈలు, ఏఈలు కలెక్టర్ కు వివరించారు. అభివృద్ధి పనుల స్థాయిలను, పనుల పర్యవేక్షణ, ఎప్పటి వరకు పూర్తి చేస్తారు, అభివృద్ధి పనుల విస్తీర్ణం, ఎంత శాతం పనులు పూర్తయ్యాయనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో డీఈలు శ్రీనివాసరావు, జయశంకర్, శిరీష, యుగంధర్, ఏఈలు పాల్గొన్నారు.

## ముగ్గురు నకిలీ వైద్యులపై ఎన్ఎంసి, టిఎస్ఎంపిఆర్ చట్ట ప్రకారం కేసులు నమోదు

**టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ కుమార్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భీమారం ప్రాంతం ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర సిరి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ నిర్వాహకుడు బి.కృష్ణ ప్రసాద్ (ల్యాబ్ టెక్నీషియన్ ), భీమారంలో శ్రీ బాలాజీ క్లినిక్ నిర్వాహకుడు ఆర్. శ్రీకాంత్ (ల్యాబ్ టెక్నీషియన్ ), జవహర్ నగర్ ప్రాంతంలో మై హెల్త్ హాస్పిటల్ నిర్వాహకుడు కె. శరత్ కుమార్ (బి ఫార్మసీ, గవర్నమెంట్ ఉద్యోగి) లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్, చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్ ల ఫిర్యాదు మేరకు ఎన్ఎంసి చట్టం 34, 54, టి ఎస్ ఎం పి ఆర్ చట్టం 22, బిఎన్ఎస్ 318, 319 ప్రకారం కేయూ పోలీసు స్టేషన్లో కేసు ఎఫ్ఐఆర్ (420/2025,421/2025 422/2025) నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ లేని వ్యక్తులు ఎవరు కూడా అల్లోపతి,మోడర్న్ మెడిసిన్ వైద్య సేవలు అంధించరాదని ప్రథమ చికిత్స కేంద్రం ముసుగులో ఆశాస్త్రీయ పద్ధతులలో ఇష్టంవచ్చిన ఆంటీబయోటిక్, స్టెరాయిడ్,నొప్పి ఇంజెక్షన్స్ వేయడం, ల్యాబ్ టెస్ట్ లు నిర్వహించడం, సెలైన్లు పెట్టడం, హాస్పిటల్ వలె బెడ్స్ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి, ప్రజారోగ్యం దెబ్బతీసే వారిపై చట్ట పరమైన చర్యలు తీస్కుంటామని వీరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 5 లక్షల వరకు జరిమానా విధిస్తారని, రెండవ సారి కేసు నమోదు అయితే 3 సంవత్సరాలు జైలు శిక్ష వేస్తారని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ కుమార్ తెలియ జేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,నకిలీ వైద్యుల వద్దకు వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, నకిలీ వైద్యుల పైన సమాచారం 91543 82727 నెంబర్ కి వాట్సాప్ ద్వారా ఇవ్వాలని తెలియజేశారు.

## నేను ముక్కు నేలకు రాస్తా

**రాజకీయాల నుంచి తప్పుకుంటావా? కెటిఆర్**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

ఎంఎల్సి కవితను జైలు నుంచి బయటకు తీసుకరావడానికి బిజెపి వాళ్ల కాళ్లను కెటిఆర్ పట్టుకున్నారని ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తానన్న కవిత మాటాలకు కెటిఆర్ ఎందుకు సమాధానం చెప్పడంలేదని ప్రశ్నించారు. సొంత చెల్లి కవిత విభేదించడం కన్నా పెద్ద సాక్ష్యాలు కావాలా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఎవరు అభివృద్ధి చేశారో ప్రజల సమక్షంలో తేల్చుకుందామని కెటిఆర్ కు ఓపెన్ ఛాలెంజ్ చేశారు. తాను చెప్పింది తప్పయితే ముక్కు నేలకు రాస్తానని, లేదంటే రాజకీయాల నుంచి కెటిఆర్ తప్పుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్‌ను పదేళ్ల చేసిన అభివృద్ధి కంటే 18 నెలల్లో తాము ఎక్కువగా అభివృద్ధి చేశామని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అభివృద్ధి వరంగల్ నగరంలో జరగబోతుందన్నారు.గతంలో అభివృద్ధి పలుకులు పలికిన నేతలు నేడు కనుమరుగయ్యారు.ఏక కాలంలో 205 కోట్ల నిధులను విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదాన్నారు. గతంలో మీ అయ్యా మాట్లాడిన భాషలపై పునర్ పరిశీలన చేసుకోవాలని గుర్తుచేశారు.తెలంగాణకు బి ఆర్ ఎస్ ప్రథమ శత్రువన్నారు. మైనారిటీ సోదరులారా బిజెపి పార్టీలో విలీనం కాబోతున్న బి ఆర్ ఎస్ పార్టీని నమ్మొద్దన్నారు.గతంలో 54 ఎకరాలు,20 కోట్ల నిధులను తెచ్చిన ఘనత మాదన్నారు.చరిత్రలో ఈ అభివృద్ధి ఉండాలని పింక్ బుక్కులో పొందుపరిచిన చరిత్ర మాదన్నారు.పనిచేసే వారెవరో పనికిమాలిన వారెవరో గమనించలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళలో,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో దళారులకు అవకాశం లేకుండా చేస్తున్నామన్నారు. పదేళ్లలో అంబేద్కర్ నగర్,జితేందర్ నగర్ వాళ్ళను గత నేతలు మోసం చేశారన్నారు.దొంగలను అడ్డు పెట్టుకుని ప్రజా కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారు.అభివృద్ధి పనులలో ఇళ్లను కోల్పోతున్న వారికి,వరదలలో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నమన్నారు.

## షటిల్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు

**హైదరాబాద్,జూలై28(జై భీమ్ న్యూస్):**

షటిల్ ఆడుతుండగా నాగోల్ లో గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఖమ్మం జిల్లాలో తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ నాగోల్ నివసిస్తున్నాడు. నాగోల్ లోని ఇండోర్ స్టేడియంలో రాకేష్ షటిల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. రాకేష్ ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని వెల్లడించారు. గుండెపోటు-తోనే మృతి చెందినట్లు- వైద్యులు ప్రకటించారు.

# ఏటూరు నాగారం మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దాలి

**మాదకద్రవ్యాల గురించి సమాచారం అందించిన వారికి 10,000 రూపాయల బహుమతి**

**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటూరు నాగారం గ్రామంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశానుసారం ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ సూచనలతో ఏటూరునాగారం ఎస్ హెచ్ ఓ రాజ్ కుమార్ ప్రజల భద్రత మరియు భరోసా కొరకు “అభయ మిత్ర” అనే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం క్రింద ప్రజల లో మాదకద్రవ్యాల కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి యువత ను భాగస్వాములుగా చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి., ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మాదక ద్రవ్యాల వ్యతిరేక చట్టంపై అవగాహన కల్పిస్తూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. గ్రామాలలో అక్రమంగా ఎవరైనా గంజాయి వంటి మత్తు మాదక ద్రవ్యాలను సరఫరా చేసినా, ఉపయోగించిన, విక్రయించినా అటువంటి వారి గురించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. సమాచారం అందించిన వారికి పోలీస్ శాఖ తరపున 10,000 రూపాయలు బహుమతి ఇవ్వబడుతుందని అలాగే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. అదే విధంగా ఎస్పీ యువతీ యువకులను ఉద్దేశించి, యువతకి ఫోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారికి పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు తమ గ్రామాల పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి పోలీస్ లకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ఆస్కారం ఉందని, అందువలన ప్రజలు సైబర్ క్రైమ్ నేరస్తుల బారిన పడకుండా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువతి యువకులు ముఖ్యంగా తెలియని నెంబర్ ల నుండి వీడియో కాల్స్ వస్తె స్పందించవద్దని సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తద్వారా తాము కోల్పోయిన డబ్బును తిరిగి పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివమ ఉపాధ్యాయ ఐపీఎస్ ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్హెచ్ఓ రాజ్ కుమార్ మరియు పోలీస్ ఆఫీసర్స్, ఏటూరు నాగారం మండలంలోని అన్ని గ్రామాలలో యాంటీ డ్రగ్ కమిటీలలో పనిచేస్తున్న సభ్యులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్

**పర్వతగిరి, జై భీమ్ న్యూస్**






వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారిచే పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని, తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు, డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి సంప్రదించాలని పలు అంశాలపై మాట్లాడడం జరిగింది పోలీస్ ఈ కార్యక్రమాలో తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎంఈఓ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు అందచేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**




కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగానికి చెందిన పరిశోధకురాలు మాచర్ల కృష్ణవేణి, ఈ ఏడాది ఆగస్ట్ నెలలో మలేషియాలో నిర్వహించనున్న 10వ ఏసియా పారా తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారని, ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం తరఫున ఆర్థిక సహాయం అందించినట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తెలిపారు. ఈ మేరకు, విశ్వవిద్యాలయ దివ్యాంగుల సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత నెలలో కృష్ణవేణి విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక సహాయం కోరినట్టు చెప్పారు. వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య పర్యవేక్షణలో స్పోర్ట్స్ బోర్డు ఖాతా నుంచి అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల కృష్ణవేణిని పలువురు బోధనా మరియు బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టిన తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

**తాడ్వాయి, జై భీమ్ న్యూస్**





ములుగు ఏటూరునాగారం ప్రధాన జాతీయ రహదారిపై తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు అటవీ సమీప ప్రాంతాలపై గట్టిగా నిఘ ఏర్పాటు నిర్వహించారు మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా తనిఖీలను ముమ్మరం చేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అన్నయ్య పుట్టినరోజు ఆదర్శవంతం కావాలి

**మా జాతి ఆణిముత్యం ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారు**
**పేదలంటే ప్రాణం సేవా అంటే గౌరవ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ విభాగంలో ఆదర్శవంతమైన విధులు నిర్వహిస్తున్న అధికారి శ్యాంసుందర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బిరిగెల శివ.తన పుట్టినరోజు ఎంతో ప్రత్యేకమైన కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రానున్న కాలంలో మరి ఎంతోమంది ప్రజలకు సహాయం అందించే విధంగా మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పూర్తిగా కోరుకున్నారు. మీ పయనం కేవలం ఉద్యోగ బాట కాదు – అది ఒక ప్రజాసేవా సంకల్పం! మీ మౌనం కూడా స్పందనగా మారుతుంది... మీ పని మాటలకు మించిన సందేశమవుతుంది. మీ విలువలు, నిజాయితీ, సేవా స్ఫూర్తి ఈ తరం అధికారులకు మార్గదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ పుట్టినరోజు: మీరు చేసిన ప్రతి కృషికి మరింత గుర్తింపు తెచ్చిపెట్టాలి. మీ జీవితం ఆనందం. ఆరోగ్యం, ఆత్మసంతృప్తితో నిండాలి. మీరు కోరుకున్న ప్రతి మంచికీ ఆ పరమాత్మ ఆశీస్సుల రూపంలో తోడుగా ఉండాలి.మీ జీవిత ప్రయాణం అట్టుడికే ఆశయాలతో సాగుతోంది, మీరు ఉన్నత స్థానాలలో ఉన్నా %-% మీ పాదాలు నేలపై ఉండే విధంగా, వినయంగా ముందుకు సాగుతున్నారు.ఇలాంటి మహోన్నతమైన నాయకులకు మాత్రమే కాలం గౌరవం ఇస్తుంది... చరిత్ర నిలుపుతుంది... ప్రజలు జయజయకారాలు పెడతారు. మీరు ఎంతోమందికి స్ఫూర్తి మీరు తెలంగాణకు మేలైన ఆశయం. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ కమిషన్ నెంబర్ శంకర్ పాల్గొన్నారు.



## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**పహల్గామ్ ఉగ్రవాదుల హతం**
**నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం**

**శ్రీనగర్,జూలై28(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ – లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

## గద్వాల పత్తిరైతులకు 700 కోట్ల బకాయిలు

**వెటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం**
**నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం**
**మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష**

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణమోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులకు పెద్దపీట

**సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం**

**విజయవాడ,జూలై28(జై భీమ్ న్యూస్):**

ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్నాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

## ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

**నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా**

**న్యూఢిల్లీ,జూలై28(జై భీమ్ న్యూస్):**

పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

## పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

**ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్**
**విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు**
**వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

**అమరావతి,జూలై28(జై భీమ్ న్యూస్):**

ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం స్మృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

## విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు

**అమరావతి,జూలై28(జై భీమ్ న్యూస్):**

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టె-ండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్-2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్-1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷-లఫైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.

## స్వప్రయతోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

**సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్**
**బిఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్**

**హైదరాబాద్,జూలై28(ఆరెన్ఎ):**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు- వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ-సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

**తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం**
**వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి**
**నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు**



**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్షియం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు. స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# బంజరు భూముల్లో మొక్కలునరకడం దారుణం

**అటవీ అధికారుల తీరుపై వ్యవసాయకార్మిక సంఘం ఆగ్రహం**

**ఏలూరు,జులై28(జై భీమ్ న్యూస్):**

కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితి ని పునరుద్ధరించాలని,కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం కామవరపుకోట మండల నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా కొండ గూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలుశ నాటారని జిల్లా అటవీశాఖ అధికారికి వారు వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంఫర్ట్ 225 లో అటవీ బంజరును కామవరపుకోట కు చెందిన వివిధ కులాల పేద ప్రజలు తుప్పల నరికి మొక్కలు నాటి పెంచుతున్నారని వారు తెలిపారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్ ఎస్ లేదని, పేద ప్రజలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డిఎఫ్ఓకు తెలిపారు. తక్షణమే పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ శాఖ రికార్డులలో కొండ గూడెం వి ఎస్ ఎస్ ఉంటే దానిని పునరుద్ధరించాలని, రికార్డులలో వి ఎస్ ఎస్ లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ను ఏర్పాటు- చేయాలని డిఎఫ్ఓకు వారు విజ్ఞప్తి చేశారు. డీఎఫ్ఓ సతీష్ స్పందిస్తూ ప్రస్తుతం పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు చేపడతామని, వీఎస్ఎస్ ఉంటే దాన్ని సక్రమంగా పనిచేసేలాగా చేస్తామని, వి ఎస్ ఎస్ రికార్డులలో లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసిన వారిలో నాయకులతోపాటు- బందెల ఏసు పాదం, నల్లపోతుల వెంకటేశ్వరరావు, పరసా శ్రీను, బి అబ్రహం, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం





**కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు**
**కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన**

**సంగారెడ్డి,జూలై28(ఆరెన్ఎ):**

సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం**
**సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండిలి**
**వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్**

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఈగల్ టీమ్ దాడులు

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

ఈగల్ టీమ్ దాడుల్లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి, డ్రగ్స్ రవాణాకు పాల్పడుతున్న వారి పట్ల ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ భారీగా గంజాయిని పట్టుకుంది. ఏకంగా రూ. 5 కోట్లు- విలువైన 935 కిలోల గంజాయిని సీజ్ చేసింది. బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీమ్ దీనిని పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టు-కుంది. 35 సంచుల్లోని 455 గంజాయి ప్యాకెట్లు- సీజ్ చేశారు. తెలంగాణ 2025లో అతి పెద్ద గంజాయి పట్టివేత ఇదే. గంజాయి ముఠాను గుట్టు-రట్టు-చేసింది ఈగల్ టీమ్. ఖమ్మం-రాచకొండ నార్కోటిక్ పోలీసుల జాయింట్ ఆపరేషన్. టాటా ఐచ్చర్ వాహనంలో ఫలమండీ ట్రే క్రింద దాచిన గంజాయి.. గంజా రవాణాకు ఎస్కార్ట్ చేసిన టయోటా ఇన్నోవా..మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది..

# ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

**ఎకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలు**
**అధికారులతో సమీక్షలో మంత్రులు తుమ్మల, జూపల్లి**

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి. వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఏకో , టెంపుల్ టూరిజంలను అభివృద్ధిపరిచే ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర మంత్రులు అధికారులను ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్తూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటు-లోకి తేవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని, ఇందుకు టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉన్నందున, తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రదేశంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

**మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది**
**ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి**
**పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం**
**మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం**
**లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ,జులై28(జై భీమ్ న్యూస్):**

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్యం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

**వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్**
**అబద్దాల రాతలపై చర్యలు తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక**

**అమరావతి,జులై28(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

# ఆర్జీల పరిష్కారంలో నిర్ధిష్టమైన స్పష్టత ఉండాలి

**పారదర్శకంగా జవాబు దారితనంతో అర్జీలను పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జులై28(జై భీమ్ న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమం ద్వారా అందే ఆర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్ధిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమవుతుందనే ఆశతో గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయిస్తారన్నారు. ఆర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఆర్జీదారుడు సంతృప్తి చేందేలా నిర్ధేశించిన సమయంలో పరిష్కరించాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన ఉపేక్షించబోనని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఆర్జీని అధికారులు వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపాలన్నారు. పిజిఆర్ఎస్‌లో నమోదు అయ్యే ఆర్జీల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 60, విద్య 34, పోలీస్ శాఖకు 17, ఎంఏయుడి 12, అటవీ 10, పంచాయతీరాజ్ 9, సర్వే 8, పౌరసరఫరాలు 7, హెల్త్ 6, బిసి కార్పొరేషన్ 3, ఉపాధి కల్పన 3, మార్కెటింగ్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, డిఆర్‌డిఏ 2, మత్స్య 2, ఇంటర్మీడియేట్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, వ్యవసాయం, ఏపిఎస్ఆర్‌టిసి, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్, విభిన్న ప్రతిభావంతులు, డ్వామా, జలవనరులు, ఎల్‌డిఎం, ఆర్‌డబ్ల్యుఎస్, సోషల్ వెల్ఫేర్, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం కు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 192 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**ఎరువుల దుకాణాలను ఆకస్మికి తనిఖీ చేసిన కలెక్టర్**

**విజయవాడ,జులై28(జై భీమ్ న్యూస్):**



జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు వ ు ు వ ు మ ం ం గా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు- మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు- ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మిశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మిశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని తెలిపారు. రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లిస్తున్నామని కలెక్టర్ లక్ష్మిశ తెలిపారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్‌ఎఫ్) వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు- అధిక రాబడులు, ఆదాయాలు వస్తాయన్నారు. ఇష్టమొచ్చినట్లు- రసాయన ఎరువులు ఉపయోగిస్తే భూ సారం క్షీణిస్తుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించేందుకు, పీఎం ప్రణమ్ పథక లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. నానో యూరియా వల్ల ఎరువు సామర్థంతో పాటు- సగానికి సగం ఆదా జరుగు తుందని, అందుకే ఈ నానో యూరియా వినియోగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. జిల్లాలో అగ్రి -టె-క్‌ను, అధికా ఆదాయాలు వచ్చే ఉద్యాన పంటలను కూడా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మిశ వెల్లడించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, అగ్రి ఏడీ శ్రీనివాస్, ఏవో విజయ్ కుమార్, తహసీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## జన సురక్ష పథకాలతో సామాన్యులకు భద్రత

**ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్**

**విజయవాడ,జులై28(జై భీమ్ న్యూస్):**

జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతోందని.. ఈ పథకాలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ (డీఎఫ్ఎస్) మార్గదర్శకాలకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు- జన సురక్ష ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం గూడవల్లిలో జిల్లా లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆర్‌సేతిలో మెగా జన సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎల్‌బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా అర్హులందరూ పథకాల్లో నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంద న్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, ఉచిత రూపే డెబిట్ కార్డు ప్రయోజనాలు తదితరాలపైనా అవగాహన కల్పించారు. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆర్‌బీఐ-ఎఫ్ఐడీడీ ఏపీ రిజియన్ జనరల్ మేనేజర్ ఆర్‌కే మహానా మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వర్ణ భారత ట్రస్టు ఈడీ పరదేశి, యూబీఐ డిప్యూటీ- రీజనల్ హెడ్ రవిరాజా, జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌సేతి డైరెక్టర్ అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

**అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలు**
**గిరిజన సలహా మండలి సమావేశంలో మంత్రి అడ్లూరి**



**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

గిరిజన సలహా మండలి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశం ద్వారా ఆయా లక్ష్యాలను సాధించడం ద్వారా గిరిజనులకు న్యాయం చేసే అవకాశం దక్కిందని అన్నారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో సోమవారం 7వ గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. రాజ్యాంగబద్ధమైన ఈ సలహా మండలిలో 16 అజెండా అంశాలతో పాటు- పలు అదనపు అజెండా అంశాల మీద చర్చ జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అందరు గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, -టైకార్, జేసీసీ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈసమావేశంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన సలహా మండలి సభ్యులు చర్చించి సలహాలిచ్చిన అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు ఇంకా కొత్త అజెండాలు ఇస్తే వాటిని తర్వాత వచ్చే గిరిజన సలహా మండలి అజెండా అంశాలుగా చేరుస్తామన్నారు. ఈ రోజు చర్చించిన అంశాలు కొన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రధానమంత్రి సమయం తీసుకొని కలుస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గిరిజనులందరికీ అవసరాన్నిబట్టి కేటాయింపులు జరగాలని, ప్రత్యేకించి ఆదిమవాసులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించాలని, ఐటీడీఏలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప సభాపతి రామచంద్రు నాయక్, ఎంపీలు గొడం నగేశ్, బలరాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ. శరత్, అదనపు సంచాలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

**కార్యకర్తలతో కలిస సమావేశాలు**
**జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు**

**హైదరాబాద్,జులై28(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అప్పుడే ఓటీటీలోకి వీరమల్లు



### 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.




# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

### సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా ’విశ్వంభర’. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షవ రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.


# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు

దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్‌ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.



# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం ’పెద్ది’ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత ’గేమ్ ఛేంజర్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో ’ఆట కూలీ’ పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట.

దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది’ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.